**Eenadu**

# ఏటా పోస్టుల భర్తీ

**గోకవరం, న్యూస్‌టుడే:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ద్వారా త్వరలోనే 4,009 పోస్టుల భర్తీకి చర్యలు చేపడుతున్నట్లు ఏపీపీఎస్సీ ఛైర్మన్ ఉదయ్‌భాస్కర్ తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలం కొత్తపల్లి ఆదర్శ ఫార్మసీ కళాశాల వార్షికోత్సవంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. నోటిఫికేషన్ ఇచ్చిన ఆరు నెలల లోపులోనే పరీక్షలు పూర్తి చేసేవిధంగా కమిషన్ పనిచేస్తుందన్నారు. ఏటా పోస్టులు భర్తీ చేసేలా క్యాలెండర్ విధానం అమలు చేసే ఆలోచనలో ఉన్నామన్నారు.